

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 285 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# హద్దులు దాటుతున్న ప్రజా ఆగ్రహం

అట్టుడుకుతున్న నేపాల్ దేశం

లేనిది ప్రజలపై రుద్దితే పరిణామాలు దారుణంగా ఉంటాయి

ఏ దేశమైనా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు

ఏం చేసినా ప్రజలు భరిస్తారులే అనుకుంటే పొరపాటే

ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

ప్రజలకు సేవ చేయలేని మూరు?లకు మనోభావాలు ఉంటాయా?

నేపాల్ కేంద్ర మంత్రులను గుడ్డలు ఊడదీసి కొట్టిన ప్రజలు

తర్వాత జరగబోయేది ఏ దేశంలోనోని ప్రజలే తేల్చుకోవాలి

ప్రభుత్వాలపై ప్రజలు తిరగబడితే ఏం జరుగుతుందో గమనిస్తున్నారా ?

ఇంచుమించు భారతదేశంలో అణచివేత అదే రీతిలో దాడులు చేస్తుంది : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజల ఓపికకు హద్దులు ఉంటాయని అదే తరహాలో ఆగ్రహావేశాలకు కూడా హద్దులు ఉండవని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. నేపాల్ దేశంలో ప్రజల తిరుగుబాటు ఒక్కసారిగా ప్రపంచాన్ని ఆలోచింపజేసిందని,ఉలిక్కిపడేలా చేస్తూ ఇతర దేశాలను అప్రమత్తం చేసిందని చెప్పారు.ఏ దేశమైతే ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజలను అణిచివేస్తూ ప్రభుత్వాలను కొనసాగిస్తుందో అలాంటి దేశాలపై ప్రజల తిరుగుబాటు ఎక్కువైపోయి ప్రజలు పగబడితే ఏ విధంగా ఉంటుందో నేడు జరుగుతున్న నేపాల్ దేశాన్ని ఉదాహరణగా తీసుకోవాలన్నారు.రాజకీయ నాయకులు హద్దులు దాటి ఆంక్షలు పెడితే ప్రజలు హద్దులు దాటి దాడులు చేసే స్థాయికి చేరువైపోతారన్నారు.ప్రజల మనోభావాలను దెబ్బతీయడం రాజకీయ నాయకులకు వెన్నుతో పెట్టిన విద్యగా ఉంటున్నప్పటికీ ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా ప్రజలపై ఒత్తిడి తీసుకొస్తూ పాలిస్తుండడం వల్ల తిరుగుబాటుతనం అంతే స్థాయిలో సమాధానం ఇస్తుందని చెప్పారు.పెద్ద స్థాయి కలిగిన వ్యక్తులు బ్యాంకుల దోపిడిదారులుగా మారుతున్న ప్రభుత్వాలకు పట్టింపు లేకుండా పోతుందన్నారు.ప్రభుత్వాల ఖజానాను లూటీ చేస్తున్న వ్యాపారస్తులను నాయకులను అధికారులను ఎవరూ ఏం చేయలేకపోతున్నారన్నారు.నేపాల్ దేశంలో ప్రజల ఆగ్రహావేశాలకు మతవిద్వేషాలే కారణమని సోషల్ మీడియాను రద్దు చేయడం వల్ల ప్రభుత్వంపై తిరుగుబాటు ఏ స్థాయిలో పెరిగిపోయిందో ప్రజలందరూ గమనించాలన్నారు.ప్రభుత్వాలు ఏం చేసినా ప్రజలు గమ్మున భరిస్తారు అనుకుంటే మొదటికే మోక్షం

- మిగతా 2లో..

# నేపాల్ ఆందోళనల్లో కొత్త మలుపు

ప్రధాని అభ్యర్థిపై నిరసనకారుల మధ్య ఘర్షణ

నేపాల్ ఆందోళనల్లో అనూహ్య మలుపు

మధ్యంతర ప్రధాని అభ్యర్థిపై నిరసనకారుల మధ్య ఘర్షణ

రేసులో మాజీ సీజే, మేయర్, మాజీ ఎండీ

సామాజిక మాధ్యమాలపై నిషేధంతో మొదలైన ఆందోళనలు

సంక్షోభానికి ముగింపు పలకాలని నేపాల్ అధ్యక్షుడి పిలుపు

2



# పాక్ దౌత్యవేత్తకు చెన్నై ఎన్ఐఏ కోర్టు నోటీసులు

2

మనీలాండరింగ్ కేసులో సమన్లు

దాడులకు కుట్ర పన్నాడని కూడా సమన్లలో పేర్కొన్న కోర్టు

కరాచీలోని అతడి చిరునామాను కూడా నోటీసుల్లో పేర్కొన్న న్యాయస్థానం

2014లో మొదటిసారి వెలుగుచూసిన వ్యవహారం

# ఆదిలాబాద్‌లో కుప్పకూలిన కలెక్టరేట్ భవనం పైఅంతస్తు

గురువారం రాత్రి ప్రమాదం

స్లాబ్ నెమ్మదిగా కూలడంతో తప్పిన ప్రమాదం

బయటకు పరుగు తీసిన ఉద్యోగులు

ఆదిలాబాద్, జై భీమ్ న్యూస్

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనంలోని పై అంతస్తు కుప్పకూలింది. గురువారం రాత్రి పైఅంతస్తు స్లాబ్ నెమ్మదిగా కూలడంతో ఉద్యోగులు అప్రమత్తమై ప్రమాదం నుండి తప్పించుకున్నారు. స్లాబ్ కూలుతున్న శబ్దం విన్న ఉద్యోగులు వెంటనే భవనం నుంచి బయటకు పరుగులు తీశారు. కలెక్టరేట్‌లోని సిబ్బంది అందరూ సురక్షితంగా బయటపడటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం ఉండటంతో ఉద్యోగులందరూ కార్యాలయంలో అందుబాటులో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే, ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.





# సాదాబైనామాల క్రమబద్ధీరణకు రాష్ట్ర నోటిఫికేషన్ !

9 లక్షల మంది రైతులకు ఊరట

హైద్రాబాద్, జై భీమ్ న్యూస్

రైతాంగానికి ఎట్టకేలకు ఊరట లభించబోతోంది. సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ఫలితంగా సుమారు 9 లక్షల మంది రైతులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్య పరిష్కార దిశగా అడుగులు పడనున్నాయి.

**హైకోర్టు అనుమతి.. 13–బీ ప్రొసీడింగ్స్..**

భూభారతి చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించడానికి రెవెన్యూ శాఖ కసరత్తు మొదలుపెట్టింది. ఇంతకుముందు 2020లో ఆర్వోఆర్ చట్టంలో క్రమబద్ధీకరణకు సంబంధించిన సెక్షన్లు లేకపోవడంతో న్యాయస్థానం నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా హైకోర్టు సాదాబైనామా రైతులకు

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# హద్దులు దాటుతున్న ప్రజా ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఉండదన్నారు.భారతదేశ ప్రజాప్రతినిధులారా జర జాగ్రత్త ప్రజలకు అదేపనిగా కీడు తలపెడుతున్నారు ప్రజల కోపానికి అవకాశాలు ఇవ్వద్దని తెలిపారు. పగబట్టడం ప్రభుత్వాలకే కాదు ప్రజలకు ప్రభుత్వాల కన్నా ఎక్కువగా తెలిసిపోయిందన్నారు. నాయకులనే వారు నిజాయితీగా లేకపోతే అదే గతి పడుతుందని గ్రహించాలన్నారు.ప్రస్తుతం భారతదేశంలో సోషల్ మీడియా హక్కులపై ఉన్నత న్యాయస్థానం అత్యున్నత న్యాయస్థానం గౌరవప్రదమైన తీర్పులను వెలువరిస్తూ సామాన్య ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను ఎండగట్టడం దేశ చరిత్ర పునాదులను నిర్మించే విధంగా ఉందన్నారు.మూడో వ్యక్తి చొరవతో ప్రజా ప్రతినిధుల మనోభావాలు దెబ్బతిన్నా యని కేసులు కడితే తస్మాత్ జాగ్రత్త అంటూ న్యాయ స్థానాలు హెచ్చరించడం కొంతమంది మూర?పు నాయ కులకు మనోభావాలు కూడా ఉంటాయా అంటూ హితబోధ చేశారు.ప్రజలకు సేవ చేయకుండా మనోభావాలు దెబ్బతింటున్నాయి అన్న వ్యక్తులపై సోషల్ మీడియా వేదికగా స్పందించాల్సిం దేనన్నారు.ఒకవైపు ప్రజల రక్తాన్ని పన్నుల రూపంలో పీల్చుకు తింటున్న నాయకులను ఏమనాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. నాయకుడే కావాలని ప్రజలను రెచ్చగొట్టడం తోపాటు ప్రజా తిరుగుబాటుకు కారకులవుతుండడం ప్రజలు తిరుగుబాటు చేస్తూ ప్రశ్నిస్తున్న సందర్భంలో అణిచివేతకు గురిచేస్తూ కేసులపాలు చేస్తుండడం అంతా ఒక ప్రణాళిక బద్ధంగా జరిగిపోతుండగా సోషల్ మీడియాలో జరుగుతున్న న్యాయపోరాటాలను అణిచివేస్తామని ఇకపై ఎవరైనా పూనుకుంటే తిరుగుబాటు ఏ స్థాయిలో ఉంటుందో జాగ్రత్తగా గమనించాలన్నారు.భారతదేశంలో జర్నలిస్టులపై విపరీతమైన దాడులు జరుగుతున్నాయని ప్రశ్నించడమే జీవన విధానంగా ప్రశ్నించడమే హక్కుగా ప్రశ్నించడమే ప్రాణంగా పెట్టుకున్న జర్నలిస్టు సమాజాన్ని ఆదుకోవడం కోసం సహాయపడుతున్న న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు జర్నలిస్టుల హక్కులపై కఠినమైన ఉత్తర్వులను జారీ చేస్తుండడం న్యాయస్థానాలకు చేతులెత్తి దండం పెట్టాలన్నారు.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ బరితెగించడం చాలా ఎక్కువ అయిపోతున్న నేటి రోజుల్లో ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్న ప్రతి నాయకున్ని సోషల్ మీడియా హక్కులుగా నిలదీయా ల్సిందే అన్నారు.సోషల్ మీడియా హక్కుతో ప్రశ్నిస్తేనే నాయకులకు ఇంత కోపం వస్తే ప్రజలను మోసగించడం వల్ల ప్రజలకు ఎంత కోపం రావాలని చెప్పుకొచ్చారు. ప్రజల జీవితాలతో చెలగాటలాడే ప్రభుత్వాలపై న్యాయస్థానాలు కొరడా ఝళిపించాలన్నారు. మంచి వాళ్లలాగా నటిస్తూ మోసాలు చేస్తున్న నాయకుల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల పతారా ప్రజా సేవలో చూపించాలి గానీ ప్రజలను అణిచివేయడంలో కాదన్న సంగతిని మరొకసారి గుర్తు చేశారు.దేశ ప్రజలారా నేపాల్ ప్రజల ఐక్యతను చూడండి వాళ్ళ హక్కులను కాపాడుకునే దిశలో ఎంతటి సాహసాలను ఒడిగట్టారో భారతదేశ ప్రజలు అలా దాడులకు ఎగబడడం కాకుండా కనీసం ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను అధికారు లను నిలదీసే శక్తివంతమైన ప్రశ్నార్థకులుగా ఎదగాలని కోరుతున్నానన్నారు.ప్రజలను శాసిస్తున్న ప్రభుత్వాలపై ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై తక్షణ తిరుగుబాటు చర్యల్లో భాగంగా మన హక్కులను మనమే కాపాడుకోవాలని మనం ఎన్నుకున్న నాయకులు మనల్ని మోసగిస్తున్నారని తెలుసుకునే లోపే మన జీవితాలు అంతరించిపోతున్నాయని లోతైన అధ్యయనం తో గమనించాలన్నారు.ప్రజలను మోసగించడం నాయకులకు కొత్తేమీ కానప్పటికీ అనాదికాలం నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా మోసపోయే జీవులు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం సామాన్య ప్రజలేనన్నారు.ప్రజా ప్రతినిధులు నాయకుల తీరు మారకపోతే ప్రజా ఆగ్రహాలు తీవ్రంగా మారగలిగే అవకాశాలున్నాయ న్నారు.ఏడు పదుల వయస్సు కలిగిన నాయకుల వల్ల దేశానికి ఏమి ఉపయోగమో అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు మనస్సు కేంద్రీకరించి ఆలోచించాల న్నారు.దేశంలో అన్నిటికీ ఆంక్షలు ఉంటు న్నాయి గాని రాజకీయ నాయకుల వయస్సుకు మాత్రం హద్దులు లేవని దానివల్లనే రాజకీయ నాయకులు ప్రజాప్రతి నిధులు బట్టలు మార్చినంత సులువుగా పార్టీలు మారుస్తూ ఇజ్జత్ తక్కువ రాజకీయాలకు పాల్పడుతు న్నారన్నారు.దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత ఎటువైపు మల్లుతున్నారో దేశ ప్రజలకు ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదన్నారు.ప్రజలు స్వీయ రక్షకులుగా మారాలంటే స్వీయ రక్షణ కర్తలుగా తయారు కావాలన్నారు.భారత రాజ్యాంగం ప్రసాదించిన భారతదేశాన్ని బరితెగించి కాపాడుకోకపోతే బరబాతు కావాల్సి వస్తుందని తెలుసుకోవాలన్నారు.అందరికన్నా ప్రజల జీవితాలు చాలా ముఖ్యమని వాటిని అభివృద్ధి పరచుకోవడం కోసం మనకు మనమే స్వశక్తులుగా ఎదగాలని అలా ఎదిగే క్రమంలో ప్రభుత్వాల తీరును ప్రజాసేవకు మలుచుకునే విధంగా పోరాటాలు చేయాలన్నారు.

# నేపాల్ ఆందోళనల్లో కొత్త మలుపు..

**ప్రధాని అభ్యర్థిపై నిరసనకారుల మధ్య ఘర్షణ**
**నేపాల్ ఆందోళనల్లో అనూహ్య మలుపు**
**మధ్యంతర ప్రధాని అభ్యర్థిపై నిరసనకారుల మధ్య ఘర్షణ**
**రేసులో మాజీ సీజే, మేయర్, మాజీ ఎండీ**
**సామాజిక మాధ్యమాలపై నిషేధంతో మొదలైన ఆందోళనలు**
**సంక్షోభానికి ముగింపు పలకాలని నేపాల్ అధ్యక్షుడి పిలుపు**

**నేపాల్, జైభీమ్ న్యూస్**

నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధంతో మొదలైన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఇప్పుడు కొత్త మలుపు తిరిగాయి. దేశాన్ని కుదిపేస్తున్న ఈ నిరసనల్లో ఇప్పుడు నిరసనకారుల మధ్యే విభేదాలు భగ్గుమన్నాయి. తాత్కాలిక ప్రధాని అభ్యర్థి ఎవరనే దానిపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గురువారం ఆందోళనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఖాట్మండులోని నేపాల్ సైనిక ప్రధాన కార్యాలయం సమీపంలో ఈ ఘటన జరిగింది. మధ్యంతర ప్రధాని పదవి కోసం పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కి, ఖాట్మండు మేయర్ బాలేంద్ర షా, నేపాల్ విద్యుత్ అథారిటీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ కుల్మాన్ ఘీసింగ్ ఉన్నారు. వీరిలో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఆందోళనకారుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసినట్లు తెలుస్తోంది. మరోవైపు, దేశంలో నెలకొన్న సంక్షోభానికి ముగింపు పలకాలని నేపాల్ అధ్యక్షుడు కోరుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన బాధ్యత నిరసనకారులపైనే ఉందని ఆయన గురువారం వ్యాఖ్యానించారు. మొదట సామాజిక మాధ్యమ వేదికలపై స్వల్పకాలిక నిషేధానికి వ్యతిరేకంగా 'జెన్ జెడ్' యువత ప్రారంభించిన ఈ నిరసనలు, అనతికాలంలోనే ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీయడం గమనార్హం. తాజా పరిణామాలతో దేశంలో రాజకీయ అనిశ్చితి మరింత తీవ్రమైంది.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు**
**హాజరుకానున్న మోడీ తదితరులు**
**మహా గవర్నర్‌గా రాజీనామా..**
**గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు**
**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము**


**న్యూఢిల్లీ,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్) :**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

**అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి**
**ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చునేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

# సాదాబైనామాల క్రమబద్ధీరణకు రాష్ట్ర నోటిఫికేషన్..!!

మొదటి పేజీ తరువాయి

13-బీ ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ కొత్త నిర్ణయం అమల్లోకి వచ్చింది.

**గత అనుభవం.. సంఖ్యలు చెబుతున్న వాస్తవం..**

2016లో ప్రభుత్వం మొదటిసారి క్రమబద్ధీకరణ చేపట్టింది. ఆ సమయంలో 12.64 లక్షల దరఖాస్తులు అందగా, పరిశీలన తర్వాత కేవలం 6.18 లక్షల కేసులకే క్రమబద్ధీకరణ ఇచ్చారు. రెండోసారి 2020లో దరఖాస్తులు స్వీకరించారు. కానీ ఆర్వోఆర్-1971 చట్టాన్ని సవరించి తెచ్చిన ఆర్వోఆర్-2020లో క్రమబద్ధీకరణ సెక్షన్లు లేకపోవడంతో, ఈ ప్రక్రియ కోర్టు వివాదాల్లో ఇరుక్కుపోయింది.

**కాంగ్రెస్ ప్రభుత్వ భూభారతి చట్టం - 2025**

ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న 9,00,894 దరఖాస్తులను పరిష్కరించడానికి కాంగ్రెసు ప్రభుత్వం కొత్తగా ఆర్వోఆర్-2025 భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఇందులోని సెక్షన్-6 ద్వారా సాదాబైనామా భూములను క్రమబద్ధీకరించే మార్గం సుగమం అయింది. ఈ క్రమంలో విచారణాధికారిగా ఆర్డీఓలకు బాధ్యతలు అప్పగించారు.

**రైతులకు లభించే లాభాలు..**

కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ. ప్రభుత్వ ఆదాయం పెరుగుదల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల ద్వారా ఏళ్ల తరబడి ఎదురుచూసిన ఆస్తి హక్కుల స్పష్టత. సాదాబైనామా సమస్య పరిష్కార దిశలో ఇది రైతాంగానికి పెద్ద ఊరట. భూములపై హక్కులు స్థిరపడటంతో, భవిష్యత్‌లో రుణాలు, వ్యవసాయ సదుపాయాలు సులభతరం కానున్నాయి.

# యూరియా కోసం అడిగిన రైతు అరెస్టుపై ఉద్రిక్తత

**పోలీసులపై రైతుల మూకుమ్మడి తిరుగుబాటు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సిద్దిపేట జిల్లా మండలంలోని ఇర్కోడ్ గ్రామంలో రైతులు%-%పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూరియా ఎరువుల కోసం అడిగిన రైతును పోలీసులు అరెస్టు చేయబోయే ప్రయత్నం చేయగా, అక్కడున్న రైతులు ఆగ్రహంతో మూకుమ్మడిగా పోలీసులపై తిరగబడ్డారు. యూరియా కొరతపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువు డిమాండ్ చేసిన రైతును పోలీసులు అరెస్టు చేయబోయారు. ఈ క్రమంలో తోటి రైతులు సంఘటితం అవుతూ పోలీసుల చర్యకు ప్రతిఘటించారు. దీంతో అక్కడ కొద్ది సేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రైతుల ఆగ్రహంతో మాకు యూరియా ఇవ్వకుండా అరెస్టులు చేయడం ఎందుకు? మా సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయి. అరెస్టులతో సమస్య పరిష్కారం కాదు" అంటూ నినాదాలు చేశారు. పరిస్థితిని పోలీసులు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, రైతుల ప్రతిఘటనతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అదనపు బలగాలు కూడా అక్కడికి తరలించారు. యూరియా సరఫరా చేయకపోతే ఉద్యమాలు తీవ్రం అవుతాయని రైతులు హెచ్చరిస్తున్నారు.

# గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

**రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు**
**ట్వీట్ చేసిన కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పాక్ దౌత్యవేత్తకు చెన్నై ఎన్ఐఏ కోర్టు నోటీసులు

**మనీలాండరింగ్ కేసులో సమన్లు**
**దాడులకు కుట్ర పన్నాడని కూడా సమన్లలో పేర్కొన్న కోర్టు**
**కరాచీలోని అతడి చిరునామాను కూడా నోటీసుల్లో పేర్కొన్న న్యాయస్థానం**
**2014లో మొదటిసారి వెలుగుచూసిన వ్యవహారం**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

మనీలాండరింగ్ కేసులో పాకిస్థాన్ దౌత్యవేత్త అమీర్ జుబేర్‌కు చెన్నైలోని ఎన్ఐఏ కోర్టు సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 15న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. భారత్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ కాన్సులేట్‌లపై దాడులకు కుట్ర పన్నారని కూడా ఈ సమన్లలో పేర్కొన్నారు. కరాచీలోని ఆయన చిరునామాను కూడా నోటీసుల్లో పేర్కొన్నారు. సిద్ధిఖీ శ్రీలంకలోని పాకిస్థాన్ హైకమిషన్‌లో వీసా కౌన్సిలర్‌గా చివరిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఎన్ఐఏ ఆయనను వాంటెడ్ జాబితాలో చేర్చి, ఫొటోను కూడా విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలో 26/11 తరహా దాడులకు కుట్ర పన్నారంటూ అదే ఏడాది ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2009 నుంచి 2016 మధ్య శ్రీలంకలో పనిచేస్తున్న సమయంలో గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనే వారితో ఆయన సంబంధాలు నెరిపాడని ఎన్ఐఏ తన దర్యాప్తులో గుర్తించింది. 2014లోనే సిద్ధిఖీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సిద్ధిఖీ ఆదేశాల మేరకు భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు వచ్చిన శ్రీలంక జాతీయుడు మహమ్మద్ సఖీర్ హుస్సేన్ చెన్నైలో పోలీసులకు చిక్కాడు. ఆ కేసులో పాక్ దౌత్యవేత్తపై తొలిసారిగా కేసు నమోదయింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆ కేసును అదే ఏడాది ఎన్ఐఏకు బదిలీ చేశారు.

# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

## ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

**అమరావతి,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్–3 –స్నేహ హౌస్, బంజారాహిల్స్ – రోడ్ నెంబర్ – 2– సాగర్ సొసైటీ–, కాటేదాన్ – రాజేందర్ నగర్, ఖైరతాబాద్ – కమలాపురి కాలనీ – ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ – వెస్ట్ వింగ్ – విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ – విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు (÷ూఒ÷ క్షౌ–ı స శ). హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు– చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ –టె–క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ –టె–ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి–టె–డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# కలెక్టరేట్ వరండా కూలి.. ఉద్యోగులు త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

### ఆదిలాబాద్‌లో కలకలం.. మంత్రి సమీక్షకు కాసేపటి ముందు ఘటన

**ఆదిలాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనంలో గురువారం మధ్యాహ్నం పెద్ద ప్రమాదం తప్పింది. కలెక్టరేట్ రెండవ అంతస్తులోని సెక్షన్–ఏ వరండా స్లాబ్ అకస్మాత్తుగా కూలిపోవడంతో అక్కడి ఉద్యోగులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టవశాత్తూ స్లాబ్ ఒక్కసారిగా కూలిపోకుండా మెల్లగా కూలడం వల్ల అందులో ఉన్న సిబ్బంది పరుగులు తీసి బయటకు చేరుకుని ప్రాణాపాయంలో నుంచి తప్పించుకున్నారు.

**ఉద్యోగుల ప్రాణాలు కాపాడిన నెమ్మది కూలింపు..**

వరండా స్లాబ్ క్రమంగా కూలిపోవడం ఉద్యోగులకు ప్రాణదానం చేసినట్లయింది. లేకుంటే ముప్పైకి పైగా సిబ్బంది ప్రాణాలు సైతం ప్రమాదంలో పడే అవకాశముందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ సంఘటన చూసినవారు ఒక్కసారిగా భయంతో బయటకు పరుగులు తీశారు.

**సమీక్షకు కాసేపటి ముందే ప్రమాదం!**

జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం జరగబోతోంది. ఈ నేపథ్యంలో అందరు అధికారులూ, సిబ్బందీ కార్యాలయంలో హాజరయ్యారు. ఇలాంటి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం కలెక్టరేట్ వాతావరణాన్ని కాసేపు హడలగొట్టింది. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



**కారణం ఏమిటి?**

కలెక్టరేట్ భవనం పాత నిర్మాణం కావడం, వర్షాకాలంలో తడిసిపోవడం, సంరక్షణ లోపం కారణంగా వరండా స్లాబ్ కూలిపోయి ఉండొచ్చని అంచనా. ఇంజనీరింగ్ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి కారణాలను ఖరారు చేయనున్నారు.

**అధికారులు భవనం ఖాళీ చేయమన్న సూచన..**

ప్రాణనష్టం తృటిలో తప్పినా, భవనం భద్రతపై పెద్ద సందేహాలు తలెత్తాయి. మిగతా భాగాల్లోనూ ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్న భయంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టరేట్ భవనాన్ని తాత్కాలికంగా ఖాళీ చేయించి, సిబ్బందిని ప్రత్యామ్నాయ ప్రాంగణానికి తరలించే అంశంపై అధికారులు ఆలోచిస్తున్నారు.

## కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

### వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

**బెంగలూరు,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు– తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు–, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు– కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు వివక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

## నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

### పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు

**ఖాట్మండ్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్) :**

నేపాల్ లో జెన్–జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు–తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు– వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు– స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు– తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు– ఎస్‌ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్‌ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు–కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్–జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

## ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం

### అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

**వాషింగ్టన్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్) :**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్–అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు–, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

**టెల్ అవీవ్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్–ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ– అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి










## కే.యూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విశ్వవిద్యాలయ కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అధ్యక్షతన, విశ్వవిద్యాలయ క్రీడా మైదానం లో టాస్ వేసి కాకతీయ యూనివర్సిటీ పరిధి లోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ, పి.జి. ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ టోర్నమెంట్ లను ప్రారంభిస్తూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు, క్రీడా పోటీల లో గెలుపు ఓటమిలు ప్రధానం కాదు, పోటీల లో పాల్గొనటమే ప్రధానం అన్నారు, విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభ ద్వార పేరు ప్రతిష్టలు పెంచాలి అన్నారు, ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ మొత్తం 22 టీం లు పాల్గొంటున్నారని, 11 వ తేదిన క్వార్టర్ ఫైనల్స్, 12 వ తేదిన సెమి ఫైనల్స్, ఫైనల్స్, బహుమతుల ప్రధానం ఉంటుంది అన్నారు, విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నేతృత్వం లో జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, డాక్టర్ సోమన్న, డాక్టర్ బి. కుమారస్వామి, ఎస్. కిరణ్ కుమార్, సుమన్, కిషన్, బుచ్చయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష





## పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.. పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే.. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియజేశారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్, రైల్వే లైన్‌ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్, టీజీజెనుకో నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడుతుందన్నారు. రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తుందని, ప్రయాణీకుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు. అదేవిధంగా కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రయాణం, వాణిజ్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి, వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు, నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు కౌన్సిలింగ్ నిర్వహించిన మడికొండ సీఐ

**మడికొండ, జై భీమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్లను మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో పిలిపించి సీఐ కిషన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచన మేరకు రౌడీ షీటర్లను ప్రతి నెల క్రమం తప్పకుండ విధిగా స్టేషన్ కు హాజరు కావాలని సూచించడం జరిగింది.అంతే కాకుండా వారి జీవన స్థితి గతులను వారి ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు వారి నేర ప్రవృత్తిని విడనాడాలని ఎటువంటి నేరాలకు సంబంధించిన చర్యలలో పాల్గొనకూడదని ఎవరైనా నేరాలలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక మడికొండ ఎస్ఐ రాజకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కే.యూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి. క్యాడెట్ల ఎంపిక ప్రక్రియ



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రారంభమైన ఎన్.సి.సి. యూనిట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు ఏన్.సి.సి. 8 వ గర్ల్స్ బటాలియాన్ సీనియర్ జె.సి.ఓ సుబేదార్ కే.రమణ రావు పర్యవేక్షణలో ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 100 కు పైగా విద్యార్థినిల కు వివిధ టెస్ట్ లు నిర్వహించారు, అందులో నుండి 35 మంది విద్యార్థినిలు ఎంపిక చేయడం జరిగింది. 15 మంది విద్యార్థులు రిజర్వ్ లో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భిక్షాలు గారు మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా ఎన్.సి.సి. లో ఉండడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, దేశం పట్ల భక్తి, మానసిక ఉల్లాసం మొదలైన లక్షణాలు పెంపొందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.సి.సి యూనిట్ కేర్ టేకర్ వై.యశస్విని, కళాశాల అధ్యాపకులు, సూపరిండెంట్ వీరు నాయక్ బానోత్ పాల్గొన్నారు.

# ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ సాధించిన మాలతి పి.ఎస్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు మాలతి పి.ఎస్. కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ మాలతి పి.ఎస్. “ఫార్మకోకైనటిక్ అండ్ ఫార్మకో డైనమిక్ ఇంటరాక్షన్ స్టడీస్ అఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ విత్ సమ్ ఫైటోకెమికల్స్ (ఫార్మాకాఖినేటిక్ అండ్ ఫార్మాకాడైనమిక్ ఇంటరక్షన్ స్టడీస్ అఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ విత్ సం ఫితోకెమికల్స్)” అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య వై. నరసింహ రెడ్డి పర్యవేక్షణలో పూర్తీ చేశారు, హనంకొండ కు చెందినా డాక్టర్ మాలతీ పి.ఎస్. ప్రస్తుతం హనంకొండ లోని శ్రీ శివాని కాలేజీ అఫ్ ఫార్మసీ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మాలతీ పి.ఎస్. ను అబినందించారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎం లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈవీఎం గోదాంల ఉన్న భద్రతా చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, నియమిత గోదాంనకు తరలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయ లక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వీ శ్రీనివాస రావు, శ్యామ్ సుందర్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం




### బీఆర్ఎస్వీ కే.యూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష ను రద్దు చేయాలని ఆందోళన చేపట్టి.. టీజీపీఎస్సీ దిష్టిబొమ్మ దహనం చేయడం చేయడం జరిగింది. కాగా నిరసన తెలిపిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి కే.యూ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, ఇంచార్జ్ జట్టి రాజేందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర రాజేందర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగ యువతకు శాతంగా మారిందని అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా గ్రూప్ వన్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ 1 పరీక్ష నిర్వహించిన అనేక సెంటర్లో అక్రమాలు జరిగినట్టు నిరుద్యోగులు ఆరోపిస్తున్న నేపథ్యంలో వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం..అందరి అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా... కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రతేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు... మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ సీల్డ్ కవర్లో పేర్కొందని తెలిపారు. ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు. తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు...! దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో పబ్లిక్ కమిషన్ చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. 2 హాల్ టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్... ఆ రోజు సమైక్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని నాడు పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగింది... నేడు పోరాడుతున్నాం అని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచికి, సుప్రీంకోర్టు కి వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్స్ గంద్రకోట రాకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, బి.ఆర్. ఎస్.వి విద్యార్థి నాయకులు కోరపెల్లి రాజేష్, రాసూరి రాజేష్, బుర్ర మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనదారులపై చర్య

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 42 మందికి జరిమానా

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సుదీర్ఘ తనిఖీల్లో పలు ఉల్లంఘనలతో వాహనదారులు పట్టుబడగా, కేసులను న్యాయస్థానానికి రప్పించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినవారికి జరిమానా తాజా డ్రైవ్‌లో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 17 మంది వాహనదారులు వరంగల్ పోలీసుల చెరలో చిక్కారు. ఈ కేసులను విచారించిన వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం మొత్తం ?8,000/- జరిమానా విధించారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠిన శిక్ష..**

మద్యం సేవించి వాహనం నడిపిన 42 మంది డ్రైవర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కోర్టు విచారణ అనంతరం వారికి కలిపి ?42,200/- జరిమానా విధించబడింది. ట్రాఫిక్ పోలీసుల హెచ్చరికలు చేశారు. ప్రజలు తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేలా నిర్లక్ష్యంగా వాహనం నడపవద్దు. మద్యం తాగి డ్రైవ్ చేయడం, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్ట విరుద్ధం. ఇలాంటి వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు కొనసాగిస్తాం" అని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత హెచ్చరించారు.

**ప్రజలకు ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి..**

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. మద్యం సేవించి డ్రైవ్ చేస్తే ప్రాణాలకు ముప్పు తప్పదని గుర్తుంచుకోవాలి. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత సూచించారు.



# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ఉద్యోగ సంఘాల హర్షం

**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ప్రత్యేకంగా తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగ సంఘాల వర్గం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని %-% ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భం గా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారు. ఒకటొకటిగా అన్ని సమస్యలు పరిష్కారం కానున్నాయి. ఉద్యోగులు ఎటువంటి అనుమానాలు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరించబడతాయి" అని తెలిపారు. ఉద్యమ ఫలితం జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నేతలు ఎన్నో ఏళ్లుగా పోరాడిన ఫలితంగా నేడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకోవడం హర్షణీయ విషయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రులకి, ఉన్నతాధికారులకి జిల్లా జేఏసీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవాధ్యక్షులు శ్యాం సుందర్, రాష్ట్ర నేతలు రాము నాయక్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజేశ్వర్ రెడ్డి, అనూప్, ప్రణయ్, పృథ్వి, అశోక్, శివ, మన్సూర్, శ్రీనివాస్, వెంకట్రాం రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**హైదరాబాద్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

# 12న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

### ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై తొర్రూర్ తిరుమల గార్డెన్ లో రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ సెంటర్లో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ.... ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నేత స్వతంత్ర సమరయోధుడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు అమరజీవీ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న రాష్ట్ర సదస్సును తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ రాష్ట్ర సదస్సుకు వివిధ వామపక్ష కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజి రెడ్డి, చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస రావు, పార్టీ సభ్యులు సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్




**హన్మకొండ జిల్లా (భీమదేవరపల్లి) జై భీమ్ న్యూస్**

పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రంలో ఫోటో గ్యాలరీ, సిసి రోడ్ నిర్మాణ పనులు, ల్యాండ్ స్కేపింగ్ పనులు, ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి పర్యాటకశాఖ డిఈ ధనరాజ్, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు తప్పనిసరిగా శనివారం నాటికి పూర్తి కావాలన్నారు. మిగిలిన పనులలో ఫర్నిచర్, గ్లాస్ ఫిక్సింగ్, పెయింటింగ్, ప్లాంటేషన్, తదితర పనులు వేగంగా శనివారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వీరేశం, పర్యాటకశాఖ ఏటీవో సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సుబేదారి పోలీసులకు పట్టుబడిన పేకాటరాయుళ్లు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ కమిషనరేట్ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని జులైవాడలోని ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించింది. గుట్టుగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను సుబేదారి పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.1,04,000/- నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్లను పూర్తిగా విచారించడానికి, సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై సంబంధిత కేసు నమోదు చేసి నారు. ఈ చర్యలో ముఖ్య పాత్ర పోషించిన సుబేదారి ఎస్ఐ రామారావు, క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి. ప్రభాకర్, కానిస్టేబుళ్లు అఖిల్, ప్రమోదులను అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్. ప్రజలందరూ చట్టాన్ని గౌరవించి, ఇలాంటి అక్రమ చర్యల్లో పాల్గొనకుండా అప్రమత్తంగా ఉండాలని సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem

# హాలో బీసీ.. చలో కామారెడ్డి

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు**

**సెప్టెంబర్ 15న కామారెడ్డి బీసీ బహిరంగ సభను సక్సెస్ చేయాలి**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు... బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని... పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు.

## ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి కావాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులలో భాగంగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులు, ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంక్షన్ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైట్ల ఏర్పాటు, తదితర అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, స్థానిక తహసిల్దార్ ఏవిఎస్వి ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరలపై పోలీసుల దాడులు





**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

వరంగల్ కమిషనరేట్ హనుమకొండ జిల్లా, సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని జులైవాడలోని పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించింది. గుట్టుగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను సుబేదారి పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది నిందితుల వద్ద నుండి రూ. 1,04,000/- నగదు మరియు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలో ముఖ్య పాత్ర పోషించిన సుబేదారి ఎస్సై రామారావు, క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి. ప్రభాకర్ మరియు కానిస్టేబుళ్లు అఖిల్, ప్రమోదులను సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ అభినందించారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి"

**మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ హెచ్చరిక**

**వరంగల్ (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను గురువారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ %-% ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ షీటర్లు క్రమం తప్పకుండా ప్రతి నెల పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలి. వారి జీవన పరిస్థితులు, ఆదాయ మార్గాలు తెలుసుకుంటున్నాం. ఎవరైనా పాత అలవాట్లకు పోతే, కఠిన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు. ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ రౌడీ షీటర్లను ఉద్దేశించి %-%నేరప్రవర్తనను విడనాడి, సత్ప్రవర్తనతో జీవించాలి. ఎటువంటి నేరాలలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు తప్పవు. ఇకపై చిన్న తప్పిదాన్ని కూడా ఉపేక్షించం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్‌పై శిక్షణ.. సమీక్షా సమావేశం

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన వ్యాక్సినేషన్ శిక్షణా కార్యక్రమం మరియు సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించబడింది. వ్యాక్సిన్లపై అవగాహనలో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రొటీన్ ఇమ్యునైజేషన్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు ఉచిత టీకాలు ప్రతి బుధవారం, ప్రతి శనివారం అందించబడుతున్నాయని తెలిపారు. ఏ వ్యాక్సిన్ ఎప్పుడు, ఎలా ఇవ్వాలి అనే అంశంపై మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. టీకా తీసుకున్న వారి వివరాలను %ఖ-ఔ×చీ% వెబ్ పోర్టల్ లో ఎలాంటి విధానంలో నమోదు చేయాలో శిక్షణ ఇచ్చారు.

**దుష్ప్రభావాలు.. ఎఈఎఫ్ఐ నివేదికలు..**

టీకా తర్వాత కలిగే ఎఈఎఫ్ఐ (అడివర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యూనిజషన్) ప్రతికూల పరిణామాలపై కూడా శిక్షణ ఇచ్చారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత ఎలాంటి సమస్యలు ఎదురైతే, ఎవరిని సంప్రదించాలి, ఎలా రిపోర్ట్ చేయాలో వైద్య సిబ్బందికి తెలియజేశారు.

**సరఫరా – నిల్వలు..**

వ్యాక్సిన్ల సరఫరా, నిల్వల నిర్వహణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన %వఎ×చీ% పోర్టల్ వినియోగంపై మార్గదర్శకాలు అందించారు. అంటువ్యాధుల నియంత్రణపై సూచనలు చేస్తూ వర్షాకాలంలో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, హెపటైటిస్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని గుర్తుచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నిరంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.

**క్రమశిక్షణపై హెచ్చరిక...**

ప్రతి ఉద్యోగి తన హెడ్‌క్వార్టర్స్ లోనే విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనవసర లీవులు మంజూరు చేయబడవని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సీసీఎ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య విజయకుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోంమంత్రి జిల్లాలో దళితుడి దారుణ హత్య



**తుముకూరు జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**

దళితుడు (మాదిగ జాతికి చెందిన) నీళ్ళు అడిగిన ఆనంద్ బిన్ రామాంజినప్పను దారుణంగా హత్య చేశారు. పోలేనహల్లి గ్రామానికి చెందిన ఆనంద్ తన ఇంటి దగ్గర ఉన్న తాగునీటి కుళాయి నుండి నీరు రావడం లేదు అని బిల్ కలెక్టర్ రామకృష్ణయ్య మరియు అతని కుమారుడు, గ్రామ పంచాయతీ సభ్యుడు నగేష్ ఇంటికి వెళ్లి గ్రామ పంచాయతీ ద్వారా ఇల్లు మంజూరు చేయడం లేదు అని అడిగినందుకు కోపంతో హత్య చేసినట్లు తెలిసింది. తాగునీటి సమస్యపై, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ రామకృష్ణయ్య మరియు అతని కుమారుడు, గ్రామ పంచాయతీ సభ్యుడు నగేష్, నాగమణి మరియు ఇతరులు కత్తులు కర్రలతో దాడి చేసి, జై శ్రీరామ్ అని వ్రాసి ఉన్న బులెరో జీపుతో కొట్టి చంపారని తూంకూరు జిల్లా మధుగిరి తాలూకాలో ఆరోపణలు ఉన్నాయి. కొడగేనహల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేనల్లి గ్రామంలో ఇది జరిగింది. ఎస్టి వర్గానికి చెందిన అదే గ్రామానికి చెందిన వారు దళిత యువకుడిని గ్రామ పంచాయతీ సభ్యులు హత్య చేసి, ఆపై ఇల్లు మంజూరు చేయాలని అడిగినందుకు జై శ్రీరామ్ అని రాసి ఉన్న బులెరో వాహనంతో కొట్టి చంపారని తెలిసింది. దళితుల జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో దళితులకు రక్షణ లేకుండా పోయింది కానీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీ వర్గానికి చెందిన (కొంతమంది) కులవాదులు మాజీ సహకార మంత్రి కె.ఎన్. రాజన్న పేరును దుర్వినియోగం చేసి మాదిగ సమాజాన్ని మరియు ఉన్నత కులాలను వేధిస్తున్నారని చెబుతున్నారు. కొడగేనల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందని, నగేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశారని తెలిసింది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి మరియు మాజీ సహకార మంత్రి కె.ఎన్. రాజన్నకు దళిత నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర్ సమాజంలోని దోపిడీకి గురవుతున్న వర్గాలకు అండగా నిలిచి, వారిపై జరుగుతున్న దోపిడీ, అణచివేతను అరికట్టడం ద్వారా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## బాంబు పేలుడులో ములుగు యువకుడు తీవ్ర గాయాలు

**తాడ్వాయి మండలం భూపతిపూర్‌కు చెందిన అలం మునేశ్ రెండు కాళ్లు కోల్పోయిన దారుణ ఘటన**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతేవాడ అడవుల్లో మావోయిస్టులు అమర్చిన బాంబు పేలడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన అలం మునేశ్ అనే సీఆర్పీఎఫ్ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. డ్యూటీలో ఉండగానే పేలిన బాంబు మునేశ్ దంతేవాడలో పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌లో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ రోజు ఉదయం అడవుల్లో శోధన చర్యలలో భాగంగా మందుపాతరలు తొలగించే సమయంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు అకస్మాత్తుగా పేలిపోయింది. ఈ ఘటనలో మునేశ్‌కి తీవ్రగాయాలు కాగా, రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వెంటనే సహచర జవాన్లు అతడిని కాపాడి అత్యవసర వైద్యసహాయం కోసం రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. మునేశ్ బాంబు పేలుడులో తీవ్రంగా గాయపడిన వార్తతో తాడ్వాయి మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆందోళన వ్యాపించింది. కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

# పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల మాసపత్రిక విభావరి” విడుదల

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతులమీదుగా పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల న్యూస్ లెటర్ విభావరిని విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ మహిళా కళాశాల తెలంగాణకే గర్వకారణమని, దీనిలో అనుభవజ్ఞులైన అత్యున్నత అర్హతలు కలిగిన అధ్యాపకుల కృషి కళాశాల విద్యార్థుల సంఖ్య పెంపుదలకు తోడ్పడిందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోనే ప్రఖ్యాతిగాంచిన పింగిళి మహిళా కళాశాల ఆగస్టు 2025 నుండి ప్రతినెలా కళాశాలలో ఆయా నెలలలో జరిపిన కార్యక్రమాలను కూర్పు చేస్తూ విభావరి అనే పేరుతో న్యూస్ లెటర్ ను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ న్యూస్ లెటర్ ద్వారా కళాశాలలో ప్రతినెల జరిగిన జరగబోతున్న జాతీయస్థాయి సెమినార్లు, కాన్ఫరెన్స్ లు ,ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి కార్యక్రమాల వివరాలు గౌరవ అధ్యాపకుల ద్వారా ఇవ్వబోయే, ఇస్తున్న విస్తృత ఉపన్యాసాల వివరాలు, జాబ్ మేళాలు, ఉద్యోగ ప్రకటనలు, విద్యార్థుల స్కాలర్షిప్, పరీక్ష తేదీలు పరీక్షల ఫలితాలు తదితర




అంశాలు ప్రచురించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, విభావరి న్యూస్ లెటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతిర్మయి, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ సారంగపాణి, డాక్టర్ పి రాజి రెడ్డి, సమత రామిరెడ్డి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తేజస్వి హైస్కూల్ విద్యార్థి మృతి.. విద్యార్థి సంఘాల ఆగ్రహం




**హన్మకొండ జిల్లా (నయింనగర్) జై భీమ్ న్యూస్**

హనుమకొండ నాయింనగర్‌లోని తేజస్వి హైస్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థి గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘ నాయకులు స్కూల్ ముందు శాంతియుతంగా ధర్నా చేపట్టారు.

**అక్రమ అరెస్టులపై తీవ్ర ఆగ్రహం..**

అయితే, ధర్నాలో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం విద్యార్థి సంఘాల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు. ఇలాంటి అక్రమ చర్యలతో ఉద్యమాలను ఆపలేరు” అని నాయకులు తీవ్రంగా విమర్శించారు.

**విద్యార్థి సంఘాల నేతల హెచ్చరిక..**

ఈ సందర్భంగా ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కమగోని శ్రవణ్, పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్, జిల్లా అధ్యక్షులు సాయికుమార్ (బిఎస్ఎఫ్), ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ (పిఎస్ఎఫ్ఐ), వినయ్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ప్రతినిధి రానా ప్రతాప్, శివకుమార్ కళ్యాణ్ తదితరులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. “విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గం. బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు మిన్నంటుతాయి” అని వారు హెచ్చరించారు.

# విద్యార్థి ద్రోహి ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం

**కలెక్టరేట్ ముట్టడికి దిగిన ఏబీవీపీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలంటూ ఆందోళన**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపుమేరకు హనుమకొండలో విద్యార్థులు భారీ ఆందోళనకు దిగారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. “విద్యార్థుల బతుకులు కష్టాల్లో.. ప్రభుత్వం మౌనంలో” ఈ సందర్భంగా వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక విధానాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు పై చదువులు ఆగిపోతున్నాయి. ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులు గుర్తుకొస్తారా? ఇప్పుడు మాత్రం మాకు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు” అని ఆరోపించారు.

**“నీ కుర్చీ కోసం ఢిల్లీకి.. మా బతుకుల కోసం సమయం లేదా?”**

“నీ సీటు కాపాడుకోవడానికి ఢిల్లీకి వెళ్తున్నావు కానీ, విద్యార్థుల సమస్యలపై మాత్రం స్పందించడం లేదు. విద్యాశాఖ మంత్రి నీ పక్కనే ఉన్నా ఈ సమస్యలపై ఒక్క స్పందన లేదు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం” అని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కన్వీనర్ దూళిపూడి హరిచరణ్, వరంగల్ మహానగర్ కార్యదర్శి బెల్లం కార్తీక్, రోహిత్, రాహుల్, నవీన్, త్రినేష్, అభిలాష్, శ్రీశాంత్, సిద్దు తదితర ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ పోటీలో లేను

**దానం నాగేందర్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శ్‌నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి రమేష్





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖుల మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం వారి కుటుంబాలను పరామర్శించారు.

**జయగిరి గ్రామంలో...**

హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కొత్తకొండ సుభాష్ తల్లి ఉపేంద్ర మరణించగా, ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించారు.

**ఓంటిమామిడిపల్లిలో...**

ఐనవోలు మండలం ఓంటిమామిడిపల్లి మాజీ సర్పంచ్ అనుముల నర్సిరెడ్డి తల్లి అనుముల లసుమమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి దుఃఖంలో తోడుగా నిలిచారు.

**దేవన్నపేట గ్రామంలో...**

65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ చుంచు రవి తండ్రి రామచంద్రయ్య మరణించగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అరూరి రమేష్ మాట్లాడుతూ %-% వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వారి దుఃఖంలో నేనూ భాగస్వామిని” అని తెలిపారు.

# మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**ములుగు,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్):**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

# జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలిలిజిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్






**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ: జిల్లాలో గంజాయి, ఇతర మత్తుపదార్థాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, జిల్లా సంక్షేమ, వైద్య ఆరోగ్య, నార్కోటిక్స్ శాఖల ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు, నమోదైన కేసులు, తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ గంజాయి,ఇతర మత్తు పదార్థాల బారీన ఎవరు కూడా పడకుండా పోలీస్, ఇతర శాఖల అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాటి బారినపడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థల్లోనూ అవగాహన కార్యక్రమాలను రానున్న రోజుల్లో విరివిగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశ అనంతరం హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ రూపొందించిన గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించిన నినాదాలు పట్టికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, టిజిఏఎన్బి డి.ఎస్.పి రమేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ ప్రహసిత్, డాక్టర్ ఆచార్య వి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

నిజామాబాద్,సెప్టెంబర్11(జై భీమ్ న్యూస్): నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం దిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు- గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో.. విడుదలవుతున్న సయారా





బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న సైయారా చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు. ఆషిఖీ 2, ఎక్ విలన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. మొదటిరోజు నుంచే భారీ కలెక్షన్లు రాబడుతున్న ఈ చిత్రం ఇటీవల రూ.581 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టినట్లు- చిత్రబృందం యష్‌రాజ్ ఫిలిమ్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సరికొత్త రికార్డును అందుకుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అత్యధిక కలెక్లన్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం ఇండియాలోనే రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. వరల్డ్ వైడ్‌గా రూ.169 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ రానుడటంతో ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

## ఐశ్వర్య ఫోటోలు వాడడానికి లేదు

**వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు**

ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటోలు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసినట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్‌ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వైబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఇతర ఎ÷-లాట్‌ఫార్మ్‌లను దిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీ-సులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్‌ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్‌ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ-, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటు-డు అభిషేక్ బచ్చన్ కూడా దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.



# అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదు దశల వారీగా కాలనీ, బస్తీ లలో అభివృద్ధి పనులను పూర్తి చేపిస్తా..





**జై భీమ్ న్యూస్ వరంగల్**

కాలనీ,బస్తీల ప్రజలందరూ అభివృద్ధికి, అధికారాలకు సహకరిస్తూ ఉండాలి..అభివృద్ధి పనుల ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు, శుభ్రమైన వాతావరణం అందేలా కృషి చేస్తా.. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి సమస్యలను ఎస్.డబ్ల్యూ. జి పైప్ లైన్ తో శాశ్వత పరిష్కారం.. పైడిపల్లి గ్రామం ఆర్. సి. ఎం. చర్చ్ సమీపంలో ఎస్. డబ్ల్యూ. జి. పైప్ లైన్, సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం రూ.1 కోటి 10 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు.. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామం ఆర్. సి.ఎం. చర్చ్ సమీపంలో ఎస్.డబ్ల్య్. జి.పైప్ లైన్, సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం రూ.1 కోటి 10 లక్షల నిధులను మంజూరు చేయించి, నేడు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం పైడిపల్లి గ్రామ శివారు లో హిందూ స్మశాన వాటిక లో మౌనిక వసతుల కోసం 18 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు, కార్యకర్తలు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పైడిపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎస్ డబ్ల్యూ జి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే సీసీ రోడ్డు,డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి అయితే గ్రామంలోని రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండే సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. అభివృద్ధి పనుల ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు, శుభ్రమైన వాతావరణం అందేలా కృషి చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు." గ్రామ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల మా లక్ష్యం. ఈ పనులు పూర్తి అయితే నీటి సమస్యతో పాటు రహదారి సమస్య కూడా పరిష్కారమవుతుంది. ప్రతి వాడా, ప్రతి వీధి అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల సహకారం ఉంటే త్వరలోనే పైడిపల్లి గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, జన్ను అరుణకర్, సీనియర్ నాయకులు బుద్దే పెద్దన్న, బిజీలి సంపత్, చిలుక రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గాదె రాము, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసి పిల్లలపై ప్రైవేట్ బడుల యజమాన్యం పైచాచి కత్యం వీడాలి





**నోరులేని మూగ విద్యార్థిని చితకబాదిన ఓయాసిస్ స్కూల్ టీచర్**

**ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ వరంగల్ జిల్లా నాయకుల డిమాండ్**

**జై భీమ్, సెప్టెంబర్ 11 వరంగల్**

వరంగల్ 13 డివిజన్ దేశాయిపేట లోని ఓయాసిస్ ప్రైవేటు విద్యా సంస్థ లో మూడు రోజుల క్రితం యూకేజీ చదువుకునే మాటలు రాని మూగ విద్యార్థి పట్ల పైచాచి కత్యంగా వ్యవహరించిన టీచర్ మాటలు రాని మూగవాడు అని కూడా చూడకుండా బాలుడి వీపు పై వాతలు వచ్చే విధంగా కొట్టడం చాలా దారుణం మూగ విద్యార్థిని కొట్టిన కూడా బయటికి చెప్పుకోలేని పరిస్థితి విద్యార్థికి తగలరాని చోట ఒకవేళ తగిలితే తన ప్రాణానికి హాని జరిగితే ఎవరు బాధ్యులు పసి పిల్లలపై మీ రాక్షసత్వం ఏంటి దీనిపై వెంటనే విచారణ చేపట్టి విద్యార్థిని కొట్టిన టీచర్ పై ఓయాసిస్ యజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా డీఈవో కు బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు జిల్లా ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్ జిల్లా నాయకులు వనం మహేందర్ పోలెపాక లోకేష్ రాజేంద్రప్రసాద్ వర్ధన్నపేట ఇంచార్జ్ చింత సామెల్ అధ్యక్షులు పోలేపాక శ్రీధర్ డి ఈ ఓ కు రిప్రెండేషన్ ఇవ్వడం జరిగింది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రైవేట్ స్కూల్లో చదువుకుంటే మంచి ప్రయోజకులవుతారు అని పంపితే చివరికి బడిలో కూడా విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది ప్రైవేట్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్ యజమాన్యం విద్యార్థులకు బుక్స్ పిల్లలకు సంబంధించిన మెటీరియల్స్ స్కూల్లో ప్రొవైడ్ చేయవద్దు అని ప్రభుత్వం నుండి జీవో జారీ చేసిన కూడా ప్రైవేట్ స్కూల్స్ లో విద్యార్థులకు బుక్స్ డ్రెస్సు షూస్ ఇలా ప్రతి ఒక్కరికి ప్రొవైడ్ చేస్తున్నారు ప్రైవేట్ స్కూల్ యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల రక్త మాంసాలతో చెలగాటమాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ నాన్న ఇబ్బందుల గురి చేస్తున్న విద్యాసంస్థలపై పిల్లలపై అమానుష దాడులు చేసిన ఉపాధ్యాయులపై ప్రైవేటు స్కూలు యజమాన్యంపై ప్రభుత్వం వెంటనే తగు విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.

## అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ

అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీక్రి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు అరుదైన అంతర్జాతీయ గౌరవం

**న్యూయార్క్‌లో 'గ్రీన్ లీడర్‌షిప్' అవార్డు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీ రామారావు (కేటీఆర్)కు అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం లభించింది. సుస్థిర పాలన ( సస్టైనబుల్ గవర్నన్స్)లో ప్రత్యేక కృషికి గుర్తింపుగా న్యూయార్క్‌లో జరుగుతున్న 9వ %చీజ% గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్‌లో ఆయనకు 'గ్రీన్ లీడర్‌షిప్' అవార్డు ప్రదానం చేయబడుతోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 24న జరగనుంది. హైదరాబాద్‌కు గ్లోబల్ రికగ్నిషన్ కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో నగరంలో హరితాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేశారు. పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ శాఖల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని పచ్చదనం 24% నుండి 33%కి పెరగడం విశేషం. ఈ కృషికి గుర్తింపుగా వరల్డ్ గ్రీన్ సిటీస్ అవార్డు, ఐక్యరాజ్యసమితి (యూఎన్) ప్రశంసలు వరసగా రావడంతో హైదరాబాద్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణలో కేటీఆర్ కృషి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రతిభను ప్రతిబింబిస్తోంది. నగర వృద్ధిలోనూ, సుస్థిర అభివృద్ధిలోనూ పచ్చదనాన్ని ప్రాధాన్యం చేసిన నాయకుడిగా కేటీఆర్ నిలిచారు. ప్రపంచ వేదికపై ఈ అవార్డు తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచనుంది. పచ్చదనం పెరిగితేనే భవిష్యత్తు తరాలకు మెరుగైన వాతావరణం లభిస్తుంది. సుస్థిర అభివృద్ధి దిశలో కేటీఆర్ చూపిన మార్గం అనుసరించదగినది" %-% గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ నిర్వాహకులు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM